ధ్వని పరిణామాలు 03

వర్ణ వ్యత్యయం

వ్యాఖ్యాత

డా. రామక పాండురంగ శర్మ

ఇదీ వరుస ....

- ధ్వని పరిణామాలు

II. వర్ణవ్యత్యయం

1) స్వరప్లుతి
2) వ్యంజన వ్యత్యయం

ధ్వని పరిణామాలు

- వర్ణాగమో వర్ణవిపర్యయశ్చ
  ద్వౌ చాపరౌ వర్ణవికారనాశౌ ।   -నిరుక్తమ్.
- వర్ణాగమం (శ్రీ > సిరి)
- ✓ వర్ణవిపర్యయం (నవ్వులాట > నవ్వుటాల)
- వర్ణవికారం (అగ్ని > అగ్గి)
- వర్ణ నాశం (మక్క+కంకి > మక్కంకి)

వర్ణ వ్యత్యయం/విపర్యయం Metathesis

✓ ఉచ్చారణమందలి తడబాటు వలన ఒక పదంలో వర్ణాలు తమ తమ స్థానాలు మార్చుకుంటే దాన్ని వర్ణ వ్యత్యయం/ వర్ణప్లుతి/వర్ణ విపర్యయం / Metathesis అంటారు.

ఇది రెండు విధాలు.

- స్వరప్లుతి
- వ్యంజన విపర్యయం

వర్ణవిపర్యయం

స్వర ఫ్లుతి

వ్యంజన వ్యత్యయం

స్వర ప్లుతి

✓ ఒక పదంలోని అచ్చు తన స్థానం మార్చుకుంటే దాన్ని స్వరప్లుతి అంటారు.

- ➢ సం. లోకః > త. ఉలకం (పదమధ్యస్వరం పదాదిన చేరింది)
- ➢ త. ఇరండు > తె. రెండు (పదాది స్వరం పద మధ్యానికి చేరింది)
- ➢ ★ఎలదు > తె. లేదు
- ➢ ★ ఒరల్ > తె.రోలు
- ➢ ఏడు+పది > డే పది -> డేబది -> డెబ్బది
- ➢ అనగ > నాగ
- ➢ అనవుడు > నావుడు

వ్యంజన ప్లుతి / వ్యత్యయం Metathesis

- ✓ ఒక పదంలోని హల్లులు తమ తమ స్థానాలు మార్చుకుంటే దాన్ని వ్యంజన ప్లుతి / వ్యంజన వ్యత్యయం / వ్యంజన విపర్యయం అంటారు.
  - నవ్వులాట > నవ్వుటాల
  - పారువము > పావురము
  - బాలసారె > బారసాల
  - జగదొంగ > గజదొంగ
  - తవ్వుడుకొను > తడవుకొను
  - సరుదుకొను > సదురుకొను

ఇంత వరకూ....

- ధ్వని పరిణామాలు

II. వర్ణవ్యత్యయం

1) స్వరప్లుతి

2) వ్యంజన వ్యత్యయం

ధన్యవాదాలతో ....

డా. రామక పాండురంగ శర్మ

ఇది

Academy.TeluguThesis.com

వారి సమర్పణ